10

# ఎఫెసీయులకు: క్రీస్తు మరియు ఆయన సంఘము

### శీర్షిక

పౌలు యొక్క ఈ పత్రిక 1వ వచనంలో ప్రస్తావించబడినట్టు "ఎఫెసులో ఉన్న పరిశుద్ధులకు" పేరునుబట్టి పిలువబడింది. "ఎఫెసులో" అనే పదం కొన్ని ప్రాచీన ప్రతులలో కనబడనందున, ఎఫెసునొద్ద ఆరంభించి స్థానిక సంఘాలలో తిరగడానికి ఉద్దేశింపబడిన సాధారణ పత్రికయైయుండవచ్చు. పౌలు అక్కడ పలు సంవత్సరాలున్నా, ఎఫెసులో ఉన్నవారికి వ్యక్తిగతమైన గ్రీటింగ్స్ లేవనేది వాస్తవం, ఈ సిద్ధాంతంపై నమ్మకం పెరుగుతుంది.

### పూర్వ చరిత్ర

"చెర పత్రికలు" అని పిలువబడే నాల్గింటిలో ఎఫెసు పత్రిక మొదటిది. అవన్నీ పౌలు యొక్క బంధకాలను ప్రస్తావించాయి (3:1; ఫిలిప్పీయులకు 1:7, 13, 14; కొలొస్సయులకు 4:3, 18; ఫిలేమోను 9, 13 చూడు). ఈ పత్రికల నడుమ అనేక సంబంధాలున్నాయి. రెండు తుకికుచే అందించబడ్డాయి (6:21; కొలొస్సయులకు 4:7). మూడు తిమోతిని ప్రస్తావిస్తాయి (ఫిలిప్పీయులకు 1:1; కొలొస్సయులకు 1:1; ఫిలేమోను 1). రెండు ఒనేసిమును ప్రస్తావించుతాయి (కొలొస్సయులకు 4:7; ఫిలేమోను 10). రెండింటిలో అదే క్రైస్తవులు గ్రీటింగ్స్ పంపుతారు (కొలొస్సయులకు 4:10–14; ఫిలేమోను 23, 24). దాదాపు అన్నియు ఒకే సమయంలో, ఒకే చోటనుండి వ్రాయబడియుండవచ్చు. క్రీ.శ. 60–62 ప్రాంతంలో, పౌలు యొక్క తొలి చెరసాల కాలంలో, రోమునుండి యివి వ్రాయబడియుండవచ్చు.

ఎఫెసు మీద దీర్ఘ కాలంగా పౌలు అభిలాష కలిగియున్నాడు. తన రెండవ సువార్త ప్రయాణంలో అటుగుండా వెళ్లాలని పౌలు కోర్కె కలిగియున్నాడు, కాని అతని కొరకు దేవుడు వేరే ప్లాన్లు కలిగియున్నాడు. ఆ ప్రయాణంలో తిరిగి వెళ్లేటప్పుడు, అతడు ఎఫెసులో కొద్దిసేపు ఆగాడు (అక్కడ స్థానిక సంఘం ఆ సమయంలోనే ప్రారంభం అయ్యుండవచ్చు). తన మూడవ సువార్త ప్రయాణ కాలంలో రెండు, మూడు సంవత్సరాలు పౌలు అక్కడ ఉండినట్టున్నాడు (అపొస్తలుల కార్యములు 19). అతడు అక్కడ ఉండగా, ఆ ప్రాంతమంతా సువార్త వ్యాపించింది (అపొస్తలుల కార్యములు 19:10; ప్రకటన 2:11). ఎఫెసునుండి, పౌలు మాసిదోనియకును, అకయకును వెళ్లాడు (1, 2 కొరింథీయుల పత్రికలలోని పూర్వ గాథను చూడు). అక్కడినుండి అతడు యెరూషలేము వెళ్లనున్నాడు. అతడు

తిరిగి వెళ్లుతుండే మార్గంలో ఎఫెసు సంఘపు పెద్దలకు పౌలు గొప్ప సందేశం యిచ్చాడు (అపొస్తలుల కార్యములు 20:17–38). పౌలు యెరూషలేములో చేరినప్పుడు, అతడు బంధింపబడ్డాడు. కైసరయలో రెండు సంవత్సరాలు చెరలో ఉన్నాడు, తరువాత రెండు సంవత్సరాలు రోములో ఉన్నాడు. ఈ ఉత్తరాన్ని పౌలు రోమునుండి వ్రాసియుండినట్టయితే, తాను ఎఫెసును సందర్శించిన 4 లేక 5 సంవత్సరాల తరువాత వ్రాసియుంటాడు.

అది కొద్ది కాలమైనా, ఎఫెసీయులకు పౌలు యొక్క శ్రేష్ఠమైన ప్రయాసయై ఉంది. క్రీస్తు ద్వారా దేవుని విమోచనా సంకల్పం యొక్క మహా గొప్ప ఉద్దేశం కొద్ది అధ్యాయాల్లో సెట్ చేయబడింది – "క్రీస్తునందు" ఉన్న ప్రతి వ్యక్తిపై దాని ప్రభావం ఎలా ఉండాలో చూపుతోంది.

తరువాత సంవత్సరాలలో, ఎఫెసు ప్రభువు యొక్క పనికి ప్రధాన పట్టణంగా మిగిలిపోయింది. పౌలు చెరనుండి విడిపింపబడిన తరువాత, అతడు ఎఫెసుకు ప్రయాణం చేసినట్టున్నాడు. అప్పుడు తిమోతిని అక్కడ విడిచినట్టున్నాడు ("1 తిమోతి: సువార్తికుల చేతి పుస్తకం" అనే ఆర్టికల్ చూడు). యోహాను తన తరువాతి జీవిత కాలాన్ని ఎఫెసులో గడిపినట్టు బలమైన పారంపర్యం ఉంది ("యోహాను: క్రీస్తు, దేవుని కుమారుడు" అనే వ్యాసపు నోట్సు చూడు). ఎఫెసుతో ఆరంభించి ఆసియాలోని ఏడు సంఘాలకు ప్రకటన వ్రాయబడింది (ప్రకటన 2:11).

**అవుట్‌లైన్**

I. సిద్ధాంతపరమైనది: దేవుడు మనకొరకు చేసిందేమి (1–3).
   A. పౌలు యొక్క వందన వచనం (1:1, 2).
   B. క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదాన్ని దేవుడు అనుగ్రహించాడు (1:3–14).
   C. పౌలు యొక్క తొలి ప్రార్థన (1:15–23).
   D. దేవుడు తన కృపచేతనే మనలను రక్షించాడు (2:1–10).
   E. దేవుడు మనకు సమాధానమిచ్చాడు – ఆయనతోను, సాటి మానవులతోను (2:11–22).
   F. దేవుడు తన నిత్య సంకల్పాన్ని బయలుపరచాడు (3:1–13).
   G. పౌలు యొక్క రెండవ ప్రార్థన (3:14–21).

II. అభ్యాస సంబంధమైనది: గనుక మనం చేయవలసింది (4–6).
   A. ఏకత్వం కొరకు ప్రయాసపడు (4:1–6).
   B. దేవుడు అనుగ్రహించిన వరములను ఆయన ఉద్దేశాలను నెరవేర్చడానికి ఉపయోగించు (4:7–16).
   C. "ప్రాచీన పురుషుని" విసర్జించి; "నూతన పురుషుని" ధరించుకో (4:17–5:20).

D. ఇతరులతో ఎలా *సంబంధం* కలిగుండవలెనో నేర్చుకో (5:21-6:9).

1. భర్తలు, భార్యలు (5:22-33).
2. తలిదండ్రులు, పిల్లలు (6:1-4).
3. యజమానులు, దాసులు (6:5-9).

E. క్రైస్తవ కవచమును ధరించుకొని ప్రార్థించు (6:10-20).

F. ముగింపు (6:21-24).

**ఎఫెసీయులకు వ్రాసిన పత్రికనుండి పాఠాలు**

ఎఫెసీ పత్రికను "సంఘపు పత్రిక" అని పిలువబడింది. ఇది సంఘం మీద చిన్న కోర్సు అయ్యుంది: సంఘమునకు క్రీస్తు అన్నిటికి శిరస్సైయున్నాడు (1:22; 5:28 చూడు); సంఘము క్రీస్తు యొక్క *శరీరం* (1:22, 23); సంఘమనే *శరీరంలో* దేవుడు మనతో సమాధానపరచుకొంటాడు (2:16); దేవుని మహిమను, ఆయన జ్ఞానమును సంఘం తెలియజేయవలసియుంది (3:10, 21); సంఘం దేవుని నిత్య సంకల్పంలో భాగమైయుంది (3:10, 11); సంఘమనే శరీరం *ఒక్కటే* (4:4; 2:16 చూడు); సంఘం ఎదగాలని దేవుడు ఉద్దేశిస్తున్నాడు (4:16); సంఘమను శరీరమునకు క్రీస్తు రక్షకుడైయున్నాడు (5:23); సంఘము క్రీస్తుకు లోబడవలసియుంది (5:24); క్రీస్తు సంఘాన్ని ప్రేమించి దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను (5:25, 29); సంఘం పరిశుద్ధంగా ఉండాలని ప్రభువు కోరుతున్నాడు (5:25-27); క్రీస్తును, ఆయన సంఘమును ఏకంగా ఉన్నారు (5:31, 32). ప్రభువు సంఘం ప్రాముఖ్యమైయింది కాదని ఎవరైనా అనగలరా?

"మర్మము" అనే పదాన్ని పౌలు వాడాడు (1:9; 3:3, 4, 9; 5:32; 6:19). "ఈ మర్మము ఎవరో కొద్దిమందికి మాత్రమే లభించే రహస్యం కానేరదు." కాని, *గతంలో* మర్మంగా ఉండినది, యిప్పుడు బయలుపరచబడిందని అది సూచింపబడింది (3:3-5). తన పాఠకులు (మరియు మనం) "మర్మాన్ని" *గ్రహించాలని* పౌలు కోరాడు (3:4).

పౌలుకు అతి ప్రియమైన ప్రయోగాల్లో ఒకటి - "క్రీస్తునందు" అనేది. తన పత్రికలలో ఆ ప్రయోగాన్ని 100 సార్లుకు మించి వాడాడు, *ఇందులో మూడోవంతు* ఎఫెసీయులకులో ఉన్నాయి. ఈ ప్రయోగాన్ని గమనించి గుర్తుపెట్టుకో; దాన్ని ఆలోచన చేయి. మనం క్రీస్తులో ఉండగలగడం అనేది ఎంత అద్భుతమైన తలంపో! (ఫిలిప్పీయులకు: "క్రీస్తునందు ఆనందించు" అనే వ్యాసాన్ని చూడు)!

## "ఆత్మ కలిగించు ఐక్యత" (ఎఫెసీయులకు 4:1-6)

అభ్యాస సంబంధమైనదానిలో తొలి భాగం ఏకత్వాన్ని నొక్కి చెప్పుతుంది (4:3, 13). తన ప్రజలు ఏకంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు (సామెతలు 6:19; కీర్తనలు 133:1; యోహాను 17:20-23; 1 కొరింథీయులకు 1:10-13). ఏకత్వానికి (మ్యాజిక్ ఫార్ములా) ఏ సూత్రాలు లేవు; ప్రతి క్రైస్తవుడు తన భాగంలో శ్రద్ధగా ప్రయాసపడవలసి యుంది. ఏకత్వానికి అవసరమైన రెండు సంగతులను మన మూలవాక్యమిస్తుంది:

I. ఆత్మ కలిగించు ఐక్యత, మరియు స్వభావం (4:1–3).

A. దేవుని గొప్ప సంకల్పమునకు, ఆయన ఉద్దేశాలకు అనుకూలంగా మన జీవితాలు ఉండాలి (1 వ.; 3వ అధ్యాయము)!

1. ఏకంగా ఉండడం యిందులో చేర్చబడింది (2–6 వచనాలు)!
2. *ఆత్మ కలిగించు ఐక్యతతో* యిది ఆరంభమౌతుంది (2, 3 వచనాలు)!

B. ఇతరులతో కలిసిపోవడానికి నాలుగు గొప్ప అవసరతలు (2 వ.). KJVలో బ్రాకెట్లలో కన్పిస్తుంది.

1. సంపూర్ణ వినయ భావం కలిగియుండాలి: మనలను గూర్చి మనం గొప్పగా ఆలోచించుకొనకూడదు (రోమా 12:3).
2. సాత్వికము: బలమును ఆధీనంలో ఉంచుకొనడం, లోబడెడు స్వభావం (5:21).
3. దీర్ఘశాంతము: అంటే అక్షరార్థంగా "దీర్ఘమైన సహింపు." త్వరగా కోపపడేది కాదు.
4. ఒకనినొకడు ప్రేమతో సహించుచు – మన సొంత తప్పులను ఎరిగి, యితరుల తప్పులను ఓరిమితో "సహించుకొంటూ పోవాలి" (మత్తయి 17:17 గమనించు).

C. "ఆత్మ కలిగించు ఐక్యతను" కాపాడుటకు *ప్రయాసపడాలి* (3 వ.).

1. శ్రద్ధ కలిగి [ప్రయత్నించుచు]: "ఏ ప్రయాసను విడువకు" అని NEB అంటుంది.
2. కాపాడు [నిలుపుకొనడానికి]; ఏకత్వం దేవునినుండి కలుగుతుంది (2:14); మన పని దాన్ని మెయిన్‌టెయిన్ చేయడమే.
3. ఆత్మ కలిగించు ఐక్యత: 1 కొరింథీయులకు 12:13 గమనించు. మనం కాపాడుకొనవలసినది ఆత్మ కలిగించేది (4–6 వచనాలను గమనించు – గ్రీకులో ఒకే వాక్యం).

II. ఉపదేశంలోను, ఆచరణలోను ఏకత్వం (4:4–6).

A. దేవుడు అంగీకరించే స్వభావానికిని, దేవుడు అంగీకరించే సిద్ధాంతానికిని మధ్య బ్యాలన్సు ఉండాలి.

1. "కేవలం ప్రేమ" అని, సిద్ధాంతాన్ని మనం మరువరాదు.
2. క్రైస్తవ్యపు ప్రాథమికమైన సూత్రాల్లో మనం ఏకమైయుండాలి (1 కొరింథీయులకు 1:10–13; ఎఫెసీయులకు 4:13–15; ఫిలిప్పీయులకు 2:2).
   ఎ. "ఏడు ఒకట్లు" ప్రాథమికమైనవాటికి మాదిరియై ఉన్నాయి. (ప్రభురాత్రి భోజనం యిందులో చేర్చబడవలసిన యితర ప్రాథమికమైనవి.)

    బి. అవసరమైనవి, విశ్వాస విషయాలు – వీటికి భిన్నంగా అవసరము కాని అభిప్రాయ విషయాలు (రోమా 10:17; 14).

B. మనకు అందరికి ఒకటిగానున్న “ఏడు ఒకట్లు” ఉన్నందున మనం ఏకం కావాలి.
  1. ఆర్గనైజేషన్ ఏకత్వం: శరీరమొక్కటే (4 వ.).
    ఎ. ఆ శరీరం సంఘం (ఎఫెసీయులకు 1:22, 23; కొలొస్సయులకు 1:18).
    బి. ఇది “కనబడని” శరీరం కాదు, కాని అది క్రైస్తవులతో కూడింది, వారు స్థానిక సంఘాల సభ్యులుగా ఉంటారు (రోమా 12: 1 కొరింథీయులకు 12; రోమా 16:16).
  2. దైవ ప్రేరేపణ యొక్క ఏకత్వం: ఆత్మయు ఒక్కడే (4 వ.).
    ఎ. సందర్భంలో ఈయన పరిశుద్ధాత్మ (ఈ రచనలో ఆయన 12 సార్లు ప్రస్తావించబడ్డాడు).
    బి. పరిశుద్ధాత్మ ఉపదేశంచే నడిపింపబడి (6:17), మనం బాప్తిస్మం పొంది (అపొస్తలుల కార్యములు 2:38) ఆత్మ ఫలములు మనయందు పెంపొంద సహాయపడుటకు పరిశుద్ధాత్మ అను వరం పొందాం (గలతీయులకు 5:22, 23).
  3. ఏకత్వపు ఉద్దేశం లేక గురి: ఒక్కటే నిరీక్షణ (4 వ.).
    ఎ. భువన స్వర్గంవంటి అనేకమైన నిరీక్షణలను నరులు ఉపదేశిస్తారు.
    బి. క్రైస్తవునికుండే “ఏకైక నిరీక్షణ” పరలోకం (రోమా 5:2; కొలొస్సయులకు 1:5; తీతు 1:2).
  4. అధికారపు ఏకత్వం: ప్రభువు ఒక్కడే (5 వ.).
    ఎ. “ప్రభువు” అంటే “యజమాని, ఏలిక.” మన జీవితానికి ప్రభువు యేసు (అపొస్తలుల కార్యములు 2:36). ఆయనకు సర్వాధికారము యివ్వబడింది (1:22, 23; మత్తయి 28:18). ఆయనకు మనం లోబడాలి (లూకా 6:46). ఆత్మ సంబంధంగా మనకు వేరే యజమానులెవ్వరును లేరు.
    బి. “ప్రభువులు” అని పిలువబడినవారు అనేకులున్నారు (1 కొరింథీయులకు 8:5), కాని దేవునిచే అంగీకరింపబడిన ప్రభువు ఒక్కరే (ఆయన యేసుక్రీస్తు).
  5. ఉపదేశపు ఏకత్వం: విశ్వాసమొక్కటే (5 వ.).
    ఎ. ఉపదేశ క్రమాన్ని, క్రొత్త నిబంధనను యిది సూచింపవచ్చు (యూదా 3).

బి. యేసునందు కేంద్రీకరించబడిన ఉపదేశ క్రమం (యోహాను 8:24).

6. ఆచరణ క్రమం: బాప్తిస్మమొక్కటే (5 వ.).
   ఎ. "ఒకే ముంచడం" అని దీని అక్షరార్థం. క్రొత్త నిబంధనలో ప్రస్తావింపబడిన 6 బాప్తిస్మాలలో, గ్రేట్ కమీషన్ బాప్తిస్మమే (మత్తయి 28:18-20) దేవుని సంకల్పంలోని భాగంగా ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో చేర్చబడింది. "ఈ బాప్తిస్మం" యొక్క ఆవశ్యకతను గుర్తించు:
      (1) నీటిలో ముంచబడడం (అపొస్తలుల కార్యములు 8:38, 39; రోమా 6:3, 4).
      (2) బాధ్యతగల వయస్సు వచ్చినవారు (పసిపిల్లలు కారు) (మత్తయి 28:19, 20; మార్కు 16:15, 16).
      (3) పాపమునుండి రక్షింపబడి, రక్షింపబడినవారితో, సంఘంతో చేర్చబడడానికి (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38; 22:16; గలతీయులకు 3:27).
   బి. క్రొత్త నిబంధన విధానంలో అందరికి "ఒకే బాప్తిస్మం" కావాలి (అపొస్తలుల కార్యములు 19:1-5).
7. ఆరాధనలో ఏకత్వం: దేవుడు ఒక్కడే (6 వ.).
   ఎ. ఏకత్వానికి చిట్టచివరి మూలం దేవుడు.
   బి. ఈ లోకం దేవునిచే ("అందరికి తండ్రి") సృజించబడినదని, దేవుడు కంట్రోల్ చేసేదని ("అన్నిటికి పైగానున్నవాడై") దేవునిచే నిలుపబడుతుందని ("అందరిలో వ్యాపించి") దేవుడు నిండియున్నాడు ("అందరిలో ఉన్నాడు").
   సి. అన్ని విషయములలో మనం దేవుని ఆనందింపజేయ ప్రయాసపడాలి.

ముగింపు

ఏకత్వమనేది ప్రతి క్రైస్తవుని బాధ్యతయైయుంది. నీవు ఆ దేహంలో ఉన్నావా? ఉన్నట్లయితే, నీకు ఏకత్వపు స్వభావం ఉందా?